క్లుప్తంగా

ఘనంగా మహిళా దినోత్సవం



బలిజ కుల పెద్దలను సన్మానిస్తున్న దృశ్యం

కదిరిటౌన్: స్థానిక ఎస్‌జీఓ సమావేశ మందిరంలో ఆదివారం శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో బలిజ సంఘం ఆవిర్భావ దినోత్సవం, జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. బలిజ కులపెద్దలు, బలిజ మహిళలను ఘనంగా సన్మానించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందిస్తున్న మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ

కదిరి అర్బన్: కుమ్మరవాండ్లపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో భాస్కర్ అనే వ్యక్తి మృతి చెందాడు. ఆదివారం మృతుని కుటుంబానికి వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బత్తల హరిప్రసాద్ రూ. 10 వేలు ఆర్థికసాయం చేశారు. ఈ మొత్తాన్ని తన తండ్రి మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. వైఎస్సార్‌సీపీ నేత ఏసురత్నం పాల్గొన్నారు.

విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాఘవేంద్ర



కదిరి అర్బన్: వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన వంకధార రాఘవేంద్రను నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈసందర్భంగా రాఘవేంద్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చైతన్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం



మామిళ్లపల్లిలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

కనగానపల్లి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు అంతా కలిసికట్టుగా పని చేద్దామని ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ తెలిపారు. ఆదివారం మండలంలోని మామిళ్లపల్లి, నరసంపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు ఇచ్చిన దొంగ హామీల గురించి ప్రజలకు తెలియజేశారు. రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, నాయకులు తగరకుంట వెంకటరాముడు, భాస్కరరెడ్డి, నారాయణ స్వామి, కృష్ణారెడ్డి, యలకుంట్ల అమరనాథరెడ్డి, పెద్దిరెడ్డి, తిరుపాలు, మాధవరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం



చెన్నేకొత్తపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

చెన్నేకొత్తపల్లి: ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి, నాయకులు ఎస్టీడీ శ్రీనివాసరెడ్డి, మాడెం ప్రకాష్‌రెడ్డి, తాతిరెడ్డి, గోపాల్‌రెడ్డి, నారాయణస్వామి, హనుమంతరెడ్డి, కిష్ట, బొగ్గు ప్రసాద్, డీలర్లు రామాంజి, ప్రసాద్, ఓబుళేసు, ఈశ్వరయ్య, మురళీధర్‌రెడ్డి, గాలిమిషన్ వెంకటేష్, రామాంజి, శ్రీనివాసులు, సుబ్బరాయుడు, మంజునాథ్, ఉమామహేశ్వరరెడ్డి, రమేష్, సాంబశివ, ముత్యాలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ముదిగుబ్బ: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎంపీపీ ఆదినారాయణ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతపురానికి చెందిన సన్‌రే హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు రోహిత్‌రెడ్డి, రామ్మోహన్, స్రవంతి నివేదితరెడ్డి ఆధ్వర్యంలో వైద్యం అందించారు.

అండగా నిలిచాం.. ఆశీర్వదించండి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు జీ.ఎస్.మక్బూల్‌అహ్మద్, బోయ శాంతమ్మ





ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్, బోయశాంతమ్మ , కిడ్నీ బాధితుడికి చెక్కు అందిస్తున్న నాయకులు

ఎన్‌పీకుంట: వైఎస్సార్‌సీపీ 58 నెలల పాలనలో అన్ని వర్గాలకు అండగా నిలిచామని తమను ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్, బోయ శాంతమ్మ పేర్కొన్నారు. మేకలచెరువు పంచాయితీ కేంద్రంతో పాటు గొడుచెరువువాండ్లపల్లి, ఉల్లింజలవారిపల్లి, హరిజనవాడ, గంగెద్దులవారిపల్లి, అరవాండ్లపల్లిలో నాయకులతో కలిసి ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్యకర్తలు, అభిమానులు నాయకులకు గజమాలలతో సత్కరించగా, మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. మేకలచెరువు మారెమ్మ అలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. పేదప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసే ముందు తమ ప్రభుత్వంలో జరిగిన మేలును గుర్తు చేసుకోవాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత:

ఉలింజలవారిపల్లి గ్రామానికి చెందిన కిడ్నీ బాధితుడు వినోద్‌కుమార్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదలైన రూ.5 లక్షల చెక్కును ఆదివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్, బోయ శాంతమ్మ అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, స్థానిక సర్పంచ్ సరిత, రాష్ట్ర సీఈసీ సభ్యుడు పూలశ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, సీనియర్‌నాయకులు రామచంద్రారెడ్డి, షామీర్, టెంపుల్ చైర్మన్ గోపాలక్రిష్ణ, వాటర్‌షెడ్ చైర్మన్ క్రిష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్లు రమణారెడ్డి, శ్రీరాములు, సాంబ, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి, నాయకులు తిరుమలనాయుడు, హరిప్రసాద్‌రెడ్డి, సత్యనారాయణరాజ్, రామచంద్ర, విజయారెడ్డి, గంగాద్రి, బుల్లెట్ బాబా, శేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంక్షోభంలోనూ సంక్షేమాన్ని మరువని పాలన

కదిరి అర్బన్: కరోనా సంక్షోభంలోనూ సంక్షేమాన్ని మరువని పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించారని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని ముత్యాలచెరువు గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు నేడు ఆత్మాభిమానంతో జీవించేలా జగనన్న పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి వలంటీర్ వ్యవస్థతో ప్రభుత్వ పథకాలు చేరవేస్తున్నారని చెప్పారు. గతంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెందిన వారికే ప్రభుత్వ పథకాలు అందేవన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తనకు ఓటు వేయని వారికి సైతం అర్హత ఉంటే చాలు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని గుర్తు చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు తోడేళ్ల గుంపులా వస్తున్నాయని అప్రమత్తంగా ఉండి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వాటిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ స్క్రిప్ట్ చదవడానికే ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రాకు వచ్చారని, జగనన్న పాలన తెలుసుకోవాలంటే క్షేత్రస్థాయిలో పర్యటిస్తే తెలుస్తుందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో తనకు ఒక ఓటు, పార్లమెంట్ అభ్యర్థి అయిన బోయ శాంతమ్మకు ఒక ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి, మాజీ సమన్వయకర్త ఎస్‌ఎండీ ఇస్మాయిల్, సీఈసీ మెంబర్ పూల శ్రీనివాసరెడ్డి, లీగల్‌సెల్ జోనల్ అధ్యక్షుడు లింగాల లోకేశ్వరెడ్డి, నాయకులు సాధత్ అలీఖాన్, ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి విశ్వనాథ్ పాల్గొన్నారు.

మొక్కులు తీర్చుకున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



ప్రశాంతి నిలయం వద్ద వైఎస్సార్‌సీపీ నేతలు

పుట్టపర్తి రూరల్: వైఎస్సార్‌సీపీ పుట్టపర్తి టికెట్ శ్రీధర్‌రెడ్డికి ప్రకటించడంపై ఆ పార్టీ శ్రేణులు ప్రశాంతి నిలయంలో మొక్కులు తీర్చుకున్నాయి. ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్‌సీపీ మహిళా కార్యదర్శి కవితరెడ్డి ఆధ్వర్యంలో పుడా చైర్మన్ లక్ష్మీ నరసమ్మ, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి తదితరులు వినాయకుడు, సత్య సాయి బాబా 108 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. పుట్టపర్తిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరాలని, జగనన్న సీఎం కావాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తిప్పన్న, జేసీఎస్ కన్వీనర్ సూర్య గౌడ్, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి, నారపరెడ్డి, కమ్మవారిపల్లి సత్తి, ధనుంజయరెడ్డి, సాయినాథ, రామయ్య, సువర్ణ, భారతి, శంకర్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మరోసారి సీఎం చేసుకుందాం



ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన బీఎస్ తండావాసులు



మారాలలో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామని వైఎస్సార్‌సీపీ పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఓటర్లను కోరారు. ఆయన ఆదివారం బుక్కపట్నం మండలం మారాలలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ముందుగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు బాలం రమణారెడ్డి తోపాటు ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గడచిన 58 నెలల్లో ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో ఇంటిపట్టాలు, రేషన్‌కార్డులు, పింఛన్లు రావాలంటే జన్మభూమి కమిటీ సభ్యులకు డబ్బు ఇవ్వాల్సి వచ్చేదన్నారు. కానీ జగనన్న ప్రభుత్వంలో వలంటీర్ వ్యవస్థతో ఇంటి వద్దే పథకాలు అందుతున్నాయన్నారు. కుల,మత, పార్టీలకతీతంగా ఎలాంటి అవినీతి లేకుండా పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. జగన్, చంద్రబాబు ప్రభుత్వాల మధ్య తేడాలను గమనించాలని సూచించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ గోవర్దన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆదినారాయణ, యూత్ నేత తేజరెడ్డి, సీనియర్ నాయకుడు పుల్లారెడ్డి, స్థానిక నేతలు జగన్‌మోహన్‌రెడ్డి, కలకుర్తి జగన్‌మోహన్‌రెడ్డి, రామమోహన్, సుబ్బరాయుడు, తలారి నారాయణస్వామి, సోమశేఖర్, కిట్టయ్య, అంజిన్‌రెడ్డి, ఆది పాల్గొన్నారు.

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం మారాల పంచయతీలో టీడీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మారాలలో 10 కుటుంబాలు, బీఎస్ తండా, సీసీతండాలో మరో 10 కుటుంబాలు ఆదివారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. టీడీపీలో కీలక పాత్ర పోషిస్తున్న బోయ సామాజిక వర్గానికి చెందిన 10 కుటుంబాలు శ్రీధర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తాము సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలకు, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. వీరి చేరికతో టీడీపీ ఈ పంచాయతీలో ఖాళీ అయింది. పార్టీలో చేరిన వారి సూరి, నాగేంద్ర, చంద్ర, మనీష్, పెద్దక్క, సేవేనాయక్, వినోద్, జీవ్లా నాయక్, రాజేష్, సాయి, రమణ నాయక్, పార్వతీ బాయి, బాలు నాయక్, జమిలీ బాయి, లక్ష్మీరాంనాయక్, రవినాయక్ తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి





ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి , హాజరైన ఆర్యవైశ్యులు

- రాజకీయ ఉన్నతికి వైఎస్సార్‌సీపీ పెద్ద పీట
- ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, వారి అభ్యున్నతికి వైఎస్సార్‌సీపీ పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆర్యవైశ్య కొత్త సత్రంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. నియోజకవర్గంలోని 1,450 ఆర్యవైశ్య కుటుంబాలకు రూ.21 కోట్లు వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం సాయం అందించిందని గుర్తు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఆర్యవైశ్య సామాజికవర్గానికి నామినేటెడ్ పదవులు, చట్టసభల్లో పెద్దపీట వేశారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో 3 అసెంబ్లీ స్థానాలను ఆర్యవైశ్యులకు ఇచ్చారని, కేబినెట్‌లో వెలంపల్లి శ్రీనివాస్‌కు చోటు కల్పించడం జగనన్నకు చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. పట్టణానికి చెందిన వంకదారి భారతిని రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్‌గా రెండు రోజుల క్రితం ఎంపికవ్వడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ప్రభుత్వం ఏర్పడిన 5 ఏళ్లలో నవరత్నాల ద్వారా రూ.3,200 కోట్లు నిధులను నేరుగా ప్రజల ఖాతాల్లో జమ చేశామన్నారు. అలాగే రూ.5,635 కోట్లలో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు.

ఆర్యవైశ్యుల సంపూర్ణ మద్దతు వైఎస్సార్‌సీపీకే

ఆర్యవైశ్య పట్టణ ప్రముఖులు మాట్లాడుతూ పట్టణంలో నీటి కొరతను శాశ్వతంగా తీర్చి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి, వైఎస్సార్ సీపీకే సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. గుడ్‌మార్నింగ్ ధర్మవరంతో రాష్ట్రస్థాయిలో ధర్మవరం ఖ్యాతిని కేతిరెడ్డి చాటారని కొనియాడారు. భవిష్యత్‌లో ఇదేవిధంగా ఆర్యవైశ్యులకు అండగా నిలువాలన్నారు. అనంతరం ఆర్యవైశ్యులంతా కలసి ఎమ్మెల్యే కేతిరెడ్డిని దుశ్శాలువాతో సత్కరించారు ఆర్యవైశ్య ప్రముఖులు కౌన్సిలర్ పెణుజూరు నాగరాజు, కో ఆప్షన్ సభ్యుడు బూశెట్టి రామకృష్ణ, పెణుజూరు సుధాకర్, ఆర్వేటి కిశోర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కలవల మురళీధర్, వంకదారి వెంకటేశ్వర్లు, కలవల రామ్‌కుమార్, కోటి లక్ష్మివెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ పౌండర్ కోటి లక్ష్మి వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రతినిధి సుకుమార్ గుప్తా, ఎంపీఆర్ గుప్తా, ఆయిల్‌మిల్లర్ల సంఘం అధ్యక్షుడు నల్లపేట ఆదినారాయణ, గర్జల అశ్వర్థ, అంబటి శ్రీధర్, పిన్ను అశోక్, కిష్టం సాయి రమేష్, డాక్టర్ వేణుగోపాల్, రాగిణి, మంజుసంయుక్త, కలవల తేజ, అంబటి అవినాష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

బత్తలపల్లి: ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ శివశంకర్ నాయక్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పార్టీలకు సంబంధించి పోస్టర్లు, బ్యానర్లు, గోడలకు ఎటువంటి రాతలు ఉండకుండా చూసుకోవాలన్నారు. ఓటర్ల నమోదుకు ఏప్రిల్ 15 వరకు గడువు ఉన్నట్లు తెలిపారు. త్వరలోనే కొత్త ఓటర్ల జాబితా ప్రదర్శిస్తామన్నారు. ఎటువంటి అవకతవకలు లేకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. రాజకీయ పార్టీల నేతలు మోడల్ కోడ్‌ను పాటించాలన్నారు. అంతకు ముందు మండల కేంద్రంలోనూ, గ్రామాల్లోనూ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, పోస్టర్లును తొలగించారు.

కొత్తచెరువు: ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో మండల వ్యాప్తంగా ఉన్న రాజకీయ పార్టీల ప్రచారహోర్డింగ్‌లు, జెండాలను పంచాయతీ అధికారులు ఆదివారం తొలగించారు. పంచాయతీ కార్యదర్శి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న రాజకీయ నాయకుల ఫొటోలు, ప్రచార హోర్డింగ్‌లను తొలగించామన్నారు. నాయకుల విగ్రహాలను ముసుగులు వేశామన్నారు. ఎన్నికల కోడ్ ముగిసేవరకు ప్రచార హోర్డింగ్‌లు నిషేధిస్తున్నట్లు తెలిపారు.



కొత్తచెరువులో విగ్రహానికి ముసుగు వేసిన దృశ్యం

ఎన్నికల నిబంధనలు పాటించాలి

ధర్మవరం అర్బన్: నియోజకవర్గంలోని అధికారులంతా ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయ సమావేశ భవనంలో ఆదివారం రాత్రి అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వే లెన్స్ వీడియో సర్వే లెన్స్ సిబ్బంది నగదు పట్టుపడితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఎన్నికల ఫిర్యాదులను 1950కు చెయొచ్చన్నారు. మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్, ఏఓ రమేష్‌బాబు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

సంస్కృతికి ప్రతిరూపం కాటి కోటేశ్వరక్షేత్రం

- 23 నుంచి బ్రహ్మోత్సవాలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు

బత్తలపల్లి: సంజీవపురం సమీపంలో వెలసిన కాటికోటేశ్వర క్షేత్రం ప్రాచీన సంస్కృతికి ప్రతిరూపంగా నిలుస్తోంది. ప్రశాంత వాతావరణంలో పచ్చని పంటపొలాల మధ్య వెలసిన కాటమయ్య భక్తుల పాలిట కొంగుబంగారంగా విలసిల్లుతున్నాడు. ఈ క్షేత్రంలో వెలసిన కాటికోటేశ్వరుడు సాక్షాత్తు మహాశివుని స్వరూపమని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ ఆలయాన్ని సుమారు 400 ఏళ్ల క్రితం నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది.

క్షేత్రం ప్రత్యేకతలు

కాటికోటేశ్వరక్షేత్రంలోని కొండకు పడమటి దిశన హనుమంతుని పాదం అని చెప్పబడే హనుమప్పదొన ఉంది. బండమీద ఉన్న ఈ దొనలో ఎల్లప్పుడూ నీరు పొంగుతుండడం విశేషం. అంతేకాక ఆ నాటి లోతు ఇంత వరకు ఎవ్వరికీ అంతు తెలియడంలేదు. ఈ దొనలోని నీరు అతి చల్లగా, అతి తీయగా ఉండడం విశేషంగా చెప్పవచ్చు. ఈ దొనలోని నీటిని పంట పొలాలపై, పశువులపై, రోగులపై చల్లితే వ్యాధులు నయమవుతాయని నమ్మకం. ఈ కొండలో వివిధ సమస్యలతో సతమతమయ్యేవారు. ఈ క్షేత్రంలో నిద్ర చేస్తే తమ బాధలు తొలగిపోతాయని, కాటమయ్య కుక్కలాగ కలలో కనిపించి వారికి పరిష్కార మార్గం చెబుతారని ఇక్కడ భక్తుల నమ్మకం. ఈ క్షేత్రంలో అన్ని సౌకర్యాలు ఉండడంచేత ఇక్కడ పెళ్లిళ్లు అధికంగానే జరుగుతున్నాయి. టీటీడీ వారు కల్యాణమండపాన్ని నిర్మించారు.



కాటి కోటేశ్వరుని మూలవిరాట్

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ఆలయంలో ఈనెల 23 నుంచి జరిగే బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ధర్మకర్త సుధాకరరెడ్డి తెలిపారు. 23న స్వామివారి మూలస్థానమైన ఈదులముష్టూరులో రెడ్డివారి భోనాలు, బ్రాహ్మణ సంప్రోక్షణ, శిలావరఫోటు ఉపశమన పూజ, ధ్వజారోహణం. 24న కాటమయ్యస్వామి ఉత్సవ ప్రభకు వాహనాలను పూన్చుట, 25న తేరువీధులలో స్వామి ఊరేగింపు, 26వ తేదీ (మంగళవారం) పన్నేరు బండ్లు ప్రదక్షిణలు, పగలు తేరు, 27వ తేదీ ముష్టూరు జీవగడ్డలో స్వామికి మారు పూజలు నిర్వహించనున్నారు.

వైఎస్సార్‌సీపీ నేతకు ఎమ్మెల్యే పరామర్శ



ఆంజనప్పనాయక్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

నల్లచెరువు: బాలేపల్లి తండాకు చెందిన వైఎస్సార్‌సీపీ నేతఆంజనప్ప నాయక్ రోడ్డు ప్రమాదంలో ఆదివారం గాయపడ్డాడు. కదిరిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతడిని ఎమ్మెల్యే డాక్టర్ పీపీ సిద్దారెడ్డి పరామర్శించారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

నేడు ఎమ్మెల్యే అభ్యర్థి పర్యటన

తలుపుల: మండల కేంద్రంలో సోమవారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ పర్యటించనున్నారు. ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద నుంచి ఉదయం 8 గంటలకు సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులురెడ్డితో కలిసి బైక్ ర్యాలీ ప్రారంభించనున్నారు. అనంతరం పెద్దన్నవారిపల్లి పంచాయతీలోని సంగటివారిపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు.

నేడు తంబాపురంలో ఎమ్మెల్యే 'ఇంటింటా ప్రచారం'

బత్తలపల్లి: తంబాపురం గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి తెలిపారు. సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

మద్యం విక్రేత అరెస్ట్

తలుపుల: మండలకేంద్రంలో ఎన్‌పీకుంట మండలం వడ్డిపల్లికి చెందిన జగన్నాథం మద్యం విక్రయిస్తుండగా ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి నుంచి 11 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు.

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

కదిరి అర్బన్: కదిరి మున్సిపాల్టీ, రూరల్‌మండలంలో సోమవారం నుంచి జరిగే పదో తరగతి పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 11 పరీక్షా కేంద్రాల్లో 2,380 మంది పరీక్షలకు హాజరుకానున్నారు.

ఓడీచెరువు: మండలంలోని ఏడు ప్రభుత్వ పాఠశాలలు ఐదు ప్రైవేటు పాఠశాలలకు చెందిన 726 మంది రెగ్యులర్, 374 మంది కంపార్ట్‌మెంటల్ విద్యార్థులు కలిపి సోమవారం పరీక్షలు రాయనున్నారు. మొత్తం 4 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈఓలు రమణ, సురేష్ కుమార్ తెలిపారు.

తాడిమర్రి: మండలంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్నట్లు ఎంఈఓ కృష్ణమోహన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. తాడిమర్రిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో 150 మంది, కేజీబీవీలో 100 మంది విద్యార్థులు మొదటి రోజు పరీక్షకు హాజరవుతారని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ నాగస్వామి పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

బీజేపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



బీజేపీ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థులు మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మ



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మక్బూల్‌అహ్మద్, బోయ శాంతమ్మ, నాయకులు

కదిరి అర్బన్: వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో 3, 35వ వార్డులకు చెందిన 80 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు డిష్ చంద్ర ఆధ్వర్యంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మక్బూల్‌తో పాటు పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి, సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డిలు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.

టీడీపీ నుంచి..

ఎన్‌పీకుంట: గొడుచెరువువాండ్లపల్లి గ్రామానికి చెందిన సుమారు 25 కుటుంబాల వారు అదే గ్రామానికి చెందిన పురుషోత్తంరెడ్డి, రమణారెడ్డి, ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ , హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయశాంతమ్మ సమక్షంలో ఆదివారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మక్బూల్, శాంతమ్మ పార్టీలో చేరిన వెంకటరమణ, జయరాం, నాగరాజు, గణేష్, గోవిందప్ప, రమణ, క్రిష్ణప్ప, రమణయ్య, రామప్ప, శ్రీనివాసులు, రమణమ్మ, భాగ్యమ్మ, లక్ష్మీనారాయణ, వెంకటప్ప, లక్ష్మణ, వెంకటరామన్న, బాబా, సుజాత, గంగాధర, జనార్దన, భాస్కర్, క్రిష్ణయ్య, రాజేశ్వరికి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి కృషి చేస్తామని వెల్లడించారు. పార్టీ మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, స్థానిక సర్పంచ్ బండ్రేవు సరిత, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, సర్పంచ్ విష్ణుమూర్తి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, షామీర్‌బాషా, డీలర్ల సంఘం మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు హరిహరప్రసాద్‌రెడ్డి, అల్లాబక్షు, వెంకటేష్, రంగారెడ్డి, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

కదిరి అర్బన్: తమపై పులివెందులకు చెందిన అర్చన, ధర్మవరానికి చెందిన కరి మానస, వనజ, నెల్లూరుకు చెందిన హాసిని అనే హిజ్రాలు దాడికి పాల్పడ్డారని పట్టణానికి చెందిన సుమియా, కావ్య అనే హిజ్రాలు ఆదివారం రూరల్ మండల పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కౌలేపల్లి రైల్వేగేటు వద్ద భిక్షాటన చేస్తుండగా కత్తులతో దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.